క్లుప్తంగా

మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

సోంపేట: సోంపేట ఆదర్శ పాఠశాలలో 7, 8, 9వ తరగతుల్లో మిగులు సీట్లకు ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ తెలిపారు. 7వ తరగతిలో 1 (జనరల్ కేటగిరి), 8వ తరగతిలో 2(జనరల్ 1, ఎస్టీ జనరల్ 1), 9వ తరగతిలో 4(ఓపెన్ కేటగిరీ మహిళలు1, ఎస్టీ జనరల్ 1, బీసీ–ఏ జనరల్ 1, బీసీ–డి జనరల్ 1) సీటు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 15లోగా పాఠశాల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 20న ప్రవేశపరీక్ష ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వైభవంగా సావిత్రీ వ్రతాలు



కవిటి శివాలయంలో వ్రతాలను ఆచరిస్తున్న మహిళలు

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం సావిత్రీ అమావాస్య సందర్భంగా మహిళలు సావిత్రీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. వేకువజాము నుంచే దైవదర్శనాలతో దీపారాధన కార్యక్రమాలు పూర్తిచేసుకున్నారు. అనంతరం పుట్టింటి వారు అందించిన ఫలాలు నివేదన చేసి వ్రతకథ చదివారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా సౌభాగ్యం కలుగుతుందని మహిళల నమ్మకం.

అందుబాటులో ఖరీఫ్ విత్తనాలు



బిర్లంగి ఆర్‌బీకేలో రైతులతో మాట్లాడుతున్న ఏఓ భార్గవరెడ్డి

ఇచ్ఛాపురం రూరల్ : మండలంలో రైతులకు ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన ఐదు రకాల విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి టి.భార్గవరెడ్డి అన్నారు. గురువారం బిర్లంగి ఆర్‌బీకే వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర, స్వర్ణ, సాంబమసూరి, శ్రీకాకుళం సన్నాలు కోసం రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.

నీట్‌లో మెరిసిన కల్యాణ్



కల్యాణ్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు, గ్రామస్తులు

పలాస: మండలంలోని బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పేదింటి బోడ కల్యాణ్ నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. 720 మార్కులకు గాను 680 మార్కులు సాధించాడు. ఆలిండియా స్థాయిలో 9000వ ర్యాంకు రాగా ఓబీసీ కోటాలో 3810 ర్యాంకు సాధించి డాక్టర్ కావాలనే కలను సాకారం చేసుకున్నాడు. తండ్రి బాబూరావు ప్రైవేటు ల్యాబ్‌లో టెక్నీషియన్ కాగా తల్లి శ్యామల గృహిణి. కల్యాణ్ సాధించిన విజయానికి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మండుటెండలో వాహనచోదకుల పాట్లు



ఎల్‌సీ గేటు వద్ద ప్రయాణికుల పడిగాపులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్‌సీ గేటు వద్ద గురువారం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఒకేసారి సెంటింగ్‌తో పాటు మూడు రైళ్ల రాకపోకలు జరగడంతో ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. మధ్యాహ్నం 12 గంటల సమయంలో 34 డిగ్రీల ఉష్ణోగ్రతలో సుమారు అరగంట పాటు వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.

ప్రత్యేకావసరాల చిన్నారుల గుర్తింపు

పాతపట్నం: ప్రభుత్వం సమగ్ర శిక్షాభియాన్ ద్వారా ప్రత్యేక అవసరాల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పాతపట్నం ఎంఈఓ బొయిన శ్రీధర్ అన్నారు. మండలంలోని పాతపట్నం, అచ్చుతాపురం, అంతరాబ గ్రామాల్లో ప్రత్యేక అవసరాల విద్యను అందించాల్సిన బాలబాలికల గుర్తింపు సర్వేను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 21 మంది పిల్లలను గుర్తించామన్నారు. ప్రస్తుతం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఉన్న భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాల చిన్నారులను చేరుతున్నామన్నారు. మండల ప్రత్యేక అవసరాల విద్య ఉపాధ్యాయులు సుధారాణి, ఇన్నా, బాబూరావు, కళావతి, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

● వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



ఇచ్ఛాపురం రూరల్: అమ్మవారిని పుర వీధుల్లో ఊరేగిస్తున్న భక్తులు



కాశీబుగ్గ: తిమ్మలబిడిమి అమ్మవారి ఊరేగింపు



ఇచ్ఛాపురం రూరల్: పూజలందుకుంటున్న భగవతీ అమ్మవారు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని భవానీపురం కాలనీలో గురువారం భగవతీ అమ్మవారి సంబర మహోత్సావం నిర్వహించారు. మేళ తాళాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ గ్రామ పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చి కూడా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

తిమ్మలబిడిమిలో..

కాశీబుగ్గ: మందస మండలం తిమ్మలబిడిమి గ్రామంలో గురువారం అమ్మవారి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చెల్లూరు వారి ఇంటి నుంచి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి నుంచి ముర్రాటలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జుత్తు నీలకంఠం, భక్తులు మహాన్నదానంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఇచ్ఛాపురం రూరల్:

సైబర్ నేరాలు జరగకుండా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎస్.ప్రతాప్ అన్నారు. గురువారం బిర్లంగిలో రిజర్వ్ బ్యాంక్ డిపాజిట్ ఎడ్యుకేటర్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో బ్యాంకు ఖాతాదారులతో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నెట్‌లో ఉండే డేటింగ్ వెబ్‌సైట్, యాప్స్ ఓపెన్ చేయవద్దని హితవు పలికారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్ చాటింగ్ చేయరాదని, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనంతరం ఆర్థిక అక్షరాశ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ హరినాథ్, వెలుగు కంప్యూటర్ ఆపరేటర్ పి.విష్ణు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ప్రతాప్

విత్తనాల కోసం రిజిస్టర్ చేసుకోండి

కంచిలి: ఖరీఫ్‌కు కావాల్సిన విత్తనాల కోసం రైతులు సమీప రైతుభరోసా కేంద్రాల్లో ఈ నెల 7 నుంచి రిజిస్టర్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగు, కట్టిజనుము అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. జీలుగు 130 క్వింటాళ్లు, కట్టి జనుము 130 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి విత్తనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఈ నెల 7 నుంచి మొదలవుతుందన్నారు. మండలంలో ఎం.టి.యు.1061–490 క్వింటాళ్లు, ఎంటీయు 1064 – 65 క్వింటాళ్లు, ఎంటీయూ 7029 – 100 క్వింటాళ్లు, ఆర్.జి.ఎల్. 2537 – 65 క్వింటాళ్లు, బీపీటీ 5204(సాంబమసూరి) – 120 క్వింటాళ్లు కలిపి మొత్తం 840 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వివరాలకు రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.

పలాస ఎమ్మెల్యే శిరీషకు సత్కారం



శిరీషను సన్మానిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస ఎమ్మెల్యేగా ఎన్నికైన గౌతు శిరీషకు గురువారం పలువురు అభినందనలు తెలిపారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వజ్జ బాబూరావు, సతీమణి గంగాభవానీలు సంప్రదాయం ప్రకారం పండ్లు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకరరావు, మల్లా శ్రీనివాసరావు, యవ్వారి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ ఐ.వి.రమణ

కోటబొమ్మాళి: పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరాకు పంచాయతీ కార్యదర్శులు అధిక ప్రాధాన్యమిచ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని టెక్కలి డీఎల్‌పీఓ ఐ.వి.రమణ అన్నారు. గురువారం కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. విశ్వకర్మ పథకం, సీసీ చార్జెస్, 2024–25 డీసీపీ రిపోర్ట్, వెక్టర్ కంట్రోల్ పెండెన్సులపై పంచాయతీల వారీగా వివరాలు సేకరించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ బగాది రామారావు, కోటబొమ్మాళి పంచాయతీ ఈఓ చింతాడ సన్యాసి, పంచాయతీ కార్యదర్శులు ఎస్ఎస్ చైతన్య, బి.నరేష్, పి.నిర్మల పాల్గొన్నారు.

సహకరించిన వారికి ధన్యవాదాలు



మాట్లాడుతున్న గౌతు శిరీష

కాశీబుగ్గ: ఇటు పలాసలో అటు రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులకు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పలాస నూతన ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాసలో తన నివాసంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లగా తన వెన్నంటే ఉన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విజయవాడకు ఎమ్మెల్యే శిరీష

కాశీబుగ్గ : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం ఉదయం విజయవాడలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి బయలుదేరి వెళ్లనున్నారని పలాస టీడీపీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. పలాస కార్యాలయంలో ఆమెను కలిసేందుకు వస్తున్న వారంతా గ్రహించాలని కోరారు.

ఎన్ఎంఎంఎస్‌కు సీతాపురం విద్యార్థుల ఎంపిక



పి.జయాదిత్య



బి.లికిత్‌కుమార్



ఎ.జ్ఞానతేజ



ఎ.నవ్యశ్రీ



టి.గౌతమ్‌బాలాజీ



డి.దేవహర్ష

టెక్కలి: జాతీయ ఉపకార వేతనాలకు టెక్కలి మండలం సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పి.జయాదిత్య, బి.లికిత్‌కుమార్, ఎ.జ్ఞానతేజ, ఎ.నవ్యశ్రీ, టి.గౌతమ్‌బాలాజీ, డి.దేవహర్ష తదితర విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వేణికుమారి వెల్లడించారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

10న ఆడిట్

హిరమండలం: ఈ నెల 10వ తేదీన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి మండలంలోని 9 పాఠశాలలకు మంజూరైన అభివృద్ధి నిధుల (సివిల్ వర్కు) ఖర్చులపై ఆడిట్ నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని గొట్ట, కొండరాగోలు, పిండ్రువాడ, ధనుపురం, సుభలయ, సవరచొర్లంగి, పెద్దకోరాడ ప్రాథమిక పాఠశాలలతో పాటు జీపీఎస్ పాఠశాలలైన ఎగువరుగడ, నేరడిగూడ పాఠశాలలకు ఆడిట్ నిర్వహిస్తామన్నారు. వీరితోపాటు ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, కొత్తూరు, పాతపట్నం మండలాలకు చెందిన పలు పాఠశాలలకు కూడా ఆడిట్ జరుగుతుందన్నారు. ఆడిట్‌వివరాలతో హెచ్ఎంలు హాజరుకావాలన్నారు.

పలాసలో సంతాప సభ రేపు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పలాస: పలాసలోని అమరవీరుల స్మారక భవనంలో ఈ నెల 8న దమయంతక్క సంతాప సభను విజయవంతం చేయాలని సి.పి.ఐ.ఎం.ఎల్. న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వి.మాధవరావు చెప్పారు. పలాస సూదికొండలోని న్యూడెమొక్రసీ కార్యాలయంలో గురువారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమయంతక్క 35 ఏళ్లుగా న్యూడెమొక్రసీ పార్టీలో పని చేస్తూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి అహర్నిశలు ప్రజలకు సేవ చేసినట్లు గుర్తు చేశారు. మెళియాపుట్టి మండలం కరజాడ గ్రామానికి చెందిన దమయంతక్క కరజాడ ఎంపీటీసీగా కూడా పని చేశారని, గత నెల 25న అనారోగ్యంతో మృతి చెందారని చెప్పారు. సంతాప సభకు రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యూ.జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, పతివాడ షణ్ముఖరావు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుపై అవగాహన



మాట్లాడుతున్న ఏపీఎం శ్రీరామచంద్రమూర్తి

హిరమండలం: ప్రకృతి సేద్యం, నవధాన్యాల సాగుపై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపీసీఎన్ఎఫ్ అదనపు డీపీఎం ధనుంజయరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో ఏపీఓ వి.శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఎంఎంఎస్ సభ్యులు, సీసీలు, వీఓఏలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యా వికాస్ కేంద్రాలు ఏడు ఉన్నాయని, అందులో సభ్యులకు 30 రకాల పీఎండీఎస్ కిట్లు తయారీపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, సీసీలు అసిరయ్య, అప్పన్న, శ్రీదేవి, జయంతి, సుజాత, అకౌంటెంట్ బేబీ తదితరులు పాల్గొన్నారు

కోటబొమ్మాళిలో టీడీపీ శ్రేణుల సంబరాలు



కొత్తమ్మతల్లి గుడి వద్ద టీడీపీ శ్రేణుల విజయోత్సవం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి పంచాయతీ ప్రకాష్ నగర్‌కాలనీలో మండల టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్, నాయకులు మజ్జి కృష్ణారావు, మూగు అచ్చెయ్యరెడ్డి, మెట్ట మోహన్, మంగి రమణ ఆధ్వర్యంలో గురువారం టీడీపీ విజయోత్సవం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి కొత్తమ్మతల్లి ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పార్టీ నాయకులు ప్రజలకు మంచి పాలన అందించేలా దీవించాలని కోరుతూ పూజలు చేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు



పాతపట్నం: కథలు చెబుతున్న విద్యార్థిని కల్యాణి

కొత్తూరు: గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని జిల్లా గ్రంథాలయా సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజా అన్నారు. కొత్తూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను గురువారం పరిశీలించారు. మే 15 నుంచి నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పుస్తకాలు చదివించడం, రాయించడంతోపాటు చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించడంతో పాటు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయం అధికారి ఇందిర పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

సారవకోట: మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ స్మారక శాఖా గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేసవి శిక్షణ శిబిరం ముగియడంతో ఈ శిక్షణ కార్యక్రమంలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు లైబ్రేరియన్ సాయమ్మ తెలిపారు. సిబ్బంది దుర్గారావు, పాఠకుడు ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి..

పాతపట్నం: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీ బ్యాంక్ రిటైర్డ్ మెనేజర్ ఎం.బాబూరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు కథలు చదవడంపై పోటీలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయాలకు వచ్చి జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన పుస్తకాలు, కాంపిటేషన్‌కు సంబంధించిన పుస్తకాలు, వివిధ రకాల పుస్తకాలను పూర్తి స్థాయిలో చదవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడించారు. గ్రంథాలయాధికారి కాళ్ల రాజు, రిసోర్స్‌పర్సన్ పెద్దింటి ఆనందరావు, టి.బెనర్జీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



కొత్తూరు: వేసవి శిక్షణను పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా



సారవకోట: బహుమతులతో విద్యార్థులు, లైబ్రేరియన్

విత్తనాల కోసం పేర్లు నమోదు

ఎల్.ఎన్.పేట: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుకు అవసరమయ్యే విత్తనాలు కావలసిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఏఓ పైడి లతశ్రీ గురువారం తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద శుక్రవారం నుంచి రైతుల పేర్లు నమోదు చేయటం జరుగుతుందన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తీసుకుని వెళ్లి వారి వివారాలను నమోదు చేసుకోవాలన్నారు. ఖరీఫ్ వరిసాగుకు రైతుల కోసం స్వర్ణ, 1061, 1064, సీఆర్, సాంబ మసూరి, సోనా మసూరి, ఎంటీయూ 1224, ఎంపీటీయూ 1318 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్బీకేల్లో వ్యవసాయ సహాయకుల వద్ద పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఆర్బీకేల ద్వారా విత్తనాలు సరఫరా చేయటం జరుగుతుందన్నారు.

కొత్తూరు మండలంలో..

కొత్తూరు: రాయితీపై అందిస్తున్న వరి విత్తనాలు కావల్సిన రైతులు తమ పేర్లును రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఆధార్ కార్డుకు భూములు లింక్ అయిన రైతులకు మాత్రమే విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలానికి 1507 క్వింటాళ్ల వరి విత్తనాలు మంజూరైనట్లు చెప్పారు. గిరిజనుల కోసం 90 ధాయితీపై 420 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. ఇతర రైతులకు కిలో పది రూపాయిల రాయితీపై విత్తనాలను విక్రయించడం జరగుతుందన్నారు. మండలానికి 9 రకాల వరి విత్తనాలు కేటాయించినట్లు చెప్పారు. ఎకరాకి ఒక బస్తా చొప్పున అందజేస్తామన్నారు. ఒక రైతుకు గరిష్ఠంగా నాలుగు బస్తాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు.

మెళియాపుట్టి మండలంలో..

మెళియాపుట్టి: మండలంలోని రైతులందరూ విత్తనాల కోసం ఆర్‌బీకేల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో మాట్లాడుతూ రైతులందరికీ రాయితీపై విత్తనాలు అందజేస్తామన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాల కోసం పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై విత్తనాలు అందిస్తామన్నారు.